ప్రకాశం జిల్లా తేది:15.04.2024

**గిద్దలూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్ ఐపియస్ గారు**

జిల్లాలోని పోలీస్ స్టేషన్ల నిర్వహణ, సిబ్బంది పని తీరు మరియు ఎన్నికల నియమావళి అమలును క్షేత్ర స్థాయిలో పరిశీలించడంలో భాగంగా సోమవారం గిద్దలూరు పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ గారు ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ నిర్వహించారు. గత ఎన్నికలలో నమోదైన కేసుల వివరాలు, వాటి యొక్క ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత ఎన్నికల్లో ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు పలు సూచనలు తెలియజేసారు.

రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలను తరచూ సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు తీసుకోవాలని, నేర చరిత్ర కల్గిన వ్యక్తులు, ట్రబుల్ మాంగర్స్ పై ప్రత్యేక నిఘా కొనసాగించాలని, గ్రామాల్లోని ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన కల్పించాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.ఎన్నికల నియమావళికి కట్టుబడి విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎస్పీ గారి వెంట మార్కాపురం డిఎస్పీ బాలసుందరం, ట్రైనీ డిఎస్పీ షేక్ షహబాజ్, గిద్దలూరు సీఐలు డి. ప్రసాద్, సోమయ్య ఉన్నారు.




PRAKASAM POLICE
గిద్దలూరు పోలీస్ స్టేషన్
PRAKASAM
POLICE
STATION
ప్రకాశం పోలీస్
Shot on OnePlus


PRAKASAM POLICE
గిద్దలూరు పోలీస్ స్టేషన్
PRAKASAM
POLICE
STATION
ప్రకాశం పోలీస్